ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
శుక్రవారం,ఏప్రిల్,26,,2024
పేజీలు : 8

బిజెపి పార్టీ ప్రజాదరణ పొందిన పార్టీ.

మహబూబ్‌నగర్. ఏప్రిల్25(ప్రజాదర్బార్): మహబూబ్‌నగర్ జిల్లా కొయిల్ కొండ మండల కేంద్రములో గురువారం గడపగడపకు తిరిగి బిజెపి పార్టీ నిర్వహించిన సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాదరణ పొందిన పార్టీ బిజెపి పార్టీ అని మండల సీనియర్ నాయకులు శ్రీధర్ తెలిపారు. ప్రపంచ దేశాలకు నేడు భారతదేశం ఆదర్శప్రాయంగా ఎదుగుతుంది అంటే దానికి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలు ప్రపంచ దేశాలకు ఆదర్శవంతమైన పాలన కల్పిస్తున్నారు. కావున ప్రజలు బిజెపి పార్టీని ఆదరించి ముందుకు సాగించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ,వేణు గోపాల్ , బూత్ అధ్యక్షులు దాసు ,హర్షవర్ధన్ ,వెంకటేష్ ,గణేష్, ఆంజనేయులు ,రాజు చందు. తదితరులు పాల్గొన్నారు.

రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించి

నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు పలకాలి

- విశాల జనసభలో

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా

సిద్దిపేట, మెదక్ లోక్

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్) : తెలంగాణ సమగ్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చేరుగుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటి కాకుంటే ధరణి, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన బీజేపీ విశాల జనసభ పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన విపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత పది సంవత్సరాలుగా భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పరిష్కరించామని అన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం, కాశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలలు గడవక ముందే ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణను ఏటీఎంగా మార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎంఐఎంకు భయపడి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదని విమర్శించారు. సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం జరుపుతామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లబ్ది చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మోడీ మూడవసారి ప్రధాని అయిన వెంటనే తెలంగాణలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి మద్దతు పలికేందుకు సిద్దంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం 2 లక్షల రైతు రుణమాఫీ, పెన్షన్ రూ.4వేలకు పెంపు వంటి మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాదా అని అన్నారు. మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్ర మంత్రి వర్గంలోకి ముదిరాజ్ లను తీసుకుంటానని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు నుంచి గెలిచిన ముదిరాజ్ ఎమ్మెల్యేను ఎందుకు మంత్రి వర్గంలోకి తీసుకోలేదన్నారు. ఎంపీగా గెలిపిస్తే 100 కోట్ల నిధితో అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న మూడేళ్లలో మెదక్ జిల్లాకు చేసిందేమిటో చెప్పాలన్నారు. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ ఇలా జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిదని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పటాన్ చెరులో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమైన వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రేమేందర్ రెడ్డి, ఆకుల విజయ, బీజేపీ సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, గోదావరి అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

యాదాద్రి(ఏప్రిల్ 25)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ మండలం కేర్చిపల్లి గ్రామానికి చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు కందకట్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. వచ్చే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి నియోజకవర్గంలో భారీ మెజార్టీ తీసుకురావాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలో చేరిన వారు కళ్లెం అచ్చిరెడ్డి,వలమల్ల అమరేందర్,దయ్యాల కృష్ణ,దయ్యాల యాదయ్య,దయ్యాల ఐలయ్య,దొడ్డారపు పెంటయ్య, భర్మ గణేష్,భర్మ శ్రీ శైలం,శిలోజు వెంకటేష్ చారి,కళ్ళెం రామరెడ్డి,లోడె యాదయ్య,శ్యామల లక్ష్మయ్య,కందడి నర్సిరెడ్డి,దయ్యాల సత్యనారాయణ, కందడి రాంచంద్రారెడ్డి,గుండు సత్తిరెడ్డి,కందగట్ల లక్ష్మారెడ్డి, కందకట్ల వెంకట్ రెడ్డి,కళ్ళెం సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మె వెంకటేష్,యూత్ అధ్యక్షులు లోడె శ్రీకాంత్,ఉపాధ్యక్షులు కోల వెంకటేష్,గునిగంటి బాలయ్య, శివకుమార్,శ్రీనివాస్ రెడ్డి,కిష్టారెడ్డి పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ట్రినిటీ ఐఐటి నీట్ అకాడమీ విద్యార్థుల అద్భుత ప్రతిభ

TRINITY
TRINITY
TRINITY
TRINITY

కొత్తపల్లి, కరీంనగర్, ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్): నేడు ప్రకటించిన జేఈ మెయిన్స్ ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ఉత్తమమైన పర్సెంటేజ్ తో పాటు ర్యాంకులు సాధించారు జయ హానిక అత్యుత్తమ ర్యాంక్ 48 డి గణేష్ రావు 485 ఏం చిత్రాంజలి 532 ఏ రఘుపతి 789 ఎల్ జస్వంత్ 910 సిహెచ్ శివ 1397 ఎస్ సుమంత్ 1473 బి వర్షిత ర్యాలీ 1626 ఆర్ నికిల్ 2279 ఏం ధనుంజయ్ 2464 సిహెచ్ అసిస్ నాయక్ 3000 ఒక 10013ఎఫ్ గంగాధర్ 3269 పి శ్రీజ 4563 జై కీర్తి 4633 డి దేవేందర్ 4836 ఎల్ చంద్రపతి 483 ఎం హిమ బిందు 52 10 బి ఆశ్రిత్ గౌడ్ 53 10 బి సందీప్ 5,685 బి వంశీకృష్ణ నాయక్ 59 64 వి శ్రీ తేజ 6262 ర్యాంకులను సాధించారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి మరియు చైర్మన్ ప్రశాంత్ రెడ్డి పాల్గొని ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ చక్కని ప్రాణాలికతో పరీక్షలలో విద్యార్థులు చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు సరి చేస్తూ అభ్యసనం పెంచడం వల్ల స్పీడ్ మరియు చేస్తూ వేరు వేరు ప్రశ్నలను ఎక్స్పోజ్ చేస్తూ సమయపాలన నేర్పించడం ద్వారా వ్యక్తిగ పరీక్షలలో ర్యాంకులను సాధించడం సాధ్యమైందని తెలియజేసినారు ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతున్నామని తెలుపుతూ 2012 14 విద్యా సంవత్సరంలో చదివిన శ్రీ నందాల సాయి కిరణ్ యూపీఎస్సీలో 27వ ర్యాంకు ఐఏఎస్ సాధించారని తెలిపారు ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించారు. రానున్న కాలంలో మరింత ఉత్సాహంతో ఉత్తమ ర్యాంకులు సాధించుటకు వ్యవస్థ అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు

ఇంటర్ ఫస్టియర్ బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఐదవ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఘనంగా సన్మానించిన ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు

మెట్పల్లి ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్ ప్రతినిధి) గత రెండు రోజుల క్రితం విడుదలైన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో బైపిసి విభాగంలో రాష్ట్ర స్థాయిలో ఐదవ ర్యాంక్ సాధించి కళాశాల టాపర్ గా నిలిచిన మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యుడు షేక్ సాజిద్ కూతురు రుష్ద అఫీఫా ను మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టీయూడబ్ల్యూజే. ఐజేయు) సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్ మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి కష్టం తో కాకుండా ఇష్టంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మహ్మద్ అజీమ్, మాసుల ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు జం గం విజయ్, తరి రాజశేఖర్, ఈసీ మెంబర్స్ జోరిగే శ్రీనివాస్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, రఫీఉల్లా, మసూద్, మహేందర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకతాటిపైకి ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, కార్పొరేటర్లు

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : మల్కాజిగిరి స్థానంపై రాగిడి గెలుపు తథ్యం అని ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, కార్పొరేటర్లు స్పష్టం చేసారు. వారు ఎల్బీనగర్ నుంచి మెట్రో రైల్లో ప్రయాణం చేసి కూకట్పల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం పరిధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలు మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి మొదలుకొని ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి కేపి వివేకానందగౌడ్, ఎంఎల్సీలు జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, దయానంద్ , కంటోన్మెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థిని నివేదితతో పాటు కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని తొమ్మిది మంది బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు ముఖ్యనాయకులు ఏకతాటిపైకి వచ్చి మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని దిమా వ్యక్తం చేసారు. ఎల్బీ నగర్ నుంచి మెట్రో రైలులో కూకట్పల్లి వరకు ప్రయాణించిన వీరు విలేకరుల సమావేశంలో తమ ఐక్యతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు తథ్యమని అందరూ కష్టపడి పనిచేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. దీంతో బి ఆర్ ఎస్ క్యాడర్లో నూతనోత్సాహం చేరింది.

పగిలిన పైప్ లైన్ వృధాగా పారుతున్న మిషన్‌భగీరథ నీరు

మునిపల్లి, ప్రజాదర్బార్:– ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకం కింద నీటి సరఫరాను ప్రారంభిస్తే, అధికారుల నిర్లక్ష్యం వల్ల,పైపు లైన్ పగిలి,మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న పట్టించుకునే వారే లేరు. వివరాలలోకి వెళితే మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్, సెల్ టవర్ వద్ద ప్రధాన రోడ్డు పక్కనే, అధికారులు నిత్యం తిరిగే రహదారిలోనే నీరు వృథాగా పోతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు. గత రెండు రోజులుగా మిషన్ భగీరథ పైపులైను పగిలి, నీరు వృథాగా పోతున్న, చూసి చూడనట్లుగా వ్యవహరించడంలో అంతర్యం మేమిటని గ్రామ ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు పగలడం వలన కంకోల్, ముగ్దుంపల్లి, లింగంపల్లి, బోడ్ షెట్ప ల్లి మేళాసంఘం, అంతారం గ్రామాలకు నీటి సరఫరా లేనందున మండుతున్న ఎండలలో నీరు అందక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు

తనయుడి గెలుపు కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తండ్రి ప్రచారం

యాదాద్రి(ఏప్రిల్ 25)వలిగొండ ప్రజాదర్భార్ న్యూస్: మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామంలో భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఆయన తండ్రి చామల వాసుదేవ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అంతకుముందు మాజీ సర్పంచ్ తుమ్మల పద్మమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి ఇంట్లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు ఎల్లయ్య,పల్సం పాండరి,బట్టు రాజు,పల్సం రవి,గుండు జగన్మోహన్ రెడ్డి,గుండు వెంకటరెడ్డి, తుమ్మల మధుసూదన్ రెడ్డి,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,బత్తిని నగేష్,బట్టు అంజి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

యాదాద్రి(ఏప్రిల్ 25)వలిగొండ ప్రజాదర్భార్ న్యూస్:మండల పరిధిలోని నాతల్లగూడెం గ్రామానికి చెందిన కొరబోయిన కృష్ణ ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో అందజేసిన 5,000/-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఏజెఆర్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజాదర్బార్):వేసవి కబడ్డీ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పీఈటీ దేవోజి శ్రీకాంత్ అన్నారు. ఈ నెల 27న ముథోల్లోని రబింద్ర పాఠశాల గ్రౌండ్లో వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రోజు ఉదయం 5.30 గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 5గంటల నుంచి 8గంటల వరకు శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.



కాంగ్రెస్ గూటికి చేరిన వరంగల్ మేయర్

-కొన్ని రోజులుగా బి ఆర్ఎస్ కార్యక్రమాలకు దూరం

-జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మేయర్ గుండు సుధారాణి

వరంగల్ ప్రతినిధి (ప్రజాధర్బార్) ఏప్రిల్ 25::అందరూ ఊహించినట్లుగా వరంగల్ మేయర్ కాంగ్రెస్ గూటికి చేరారు. తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో భారతీయ రాష్ట్ర సమితి ఓటమి చెంది అధికారానికి దూరం అయిన అనంతరం ఆ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి తాను అనుకున్నట్టుగా హస్తం నీడకు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కోదండ రెడ్డి సమక్షంలో గురువారం గాంధీ భవన్లో కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. గతంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరాలని ప్రయత్నాలు చేసినప్పటికీ ఎమ్మెల్యే మంత్రి కొండ సురేఖ తో పాటు తూర్పు లోని కొందరు కార్పొరేటర్లు ఆమె రాకను వ్యతిరేకించడంతో మేయర్ సుధారాణి రాక కొంత ఆలస్యం అయ్యింది. చేతి నిడకు చేరాలనే మేయర్ కోరిక ఎట్టకేలకు నెరవేరింది. వరంగల్ తూర్పుకు చెందిన పలువురు భారత రాష్ట్ర సమితికి చెందిన కార్పొరేటర్లు రెండు నెలల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరరూ. దీంతో తన మేయర్ సీటు పదిలం చేసుకోవాలనే నెపం తో కాంగ్రెస్ పార్టీలో చేరారనీ చర్చ మొదలైంది.

అభివృద్ధి ప్రదాత నామకే మా ఓటు

- పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్- నామ నిధులతో గ్రౌండ్‌లో వసతులు

- పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్) : బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం ఉదయం ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచినీటి పైపు లైన్, పంపు ఏర్పాటు

తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించిన నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు. గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామకు వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాస్ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. నామ ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్, వాటర్ పైపు లైన్, పంపు, షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పని సరిగా ఈ సారి కూడా నామకే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రదాతకే తమ ఓటు అని చెప్పారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని నామ కలిసి ఈ ఎన్నికల్లో తనకే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఎన్నో సమస్యలపై గొంతు విప్పి, పోరాడానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన గెలుపునకు కృషి చేసి పార్లమెంట్ కు పంపిస్తే జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో రూ 8 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బుడిగం శ్రీను, కార్యదర్శి కొండమీది వెంకట్, 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పార్థసారధి, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ మన్యం వెంకటరమణ, భాస్కరరావు, ఉయ్యూరు కోటయ్య, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో వైద్యానికి పెద్ద పీఠ

- టీపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

- గుండె శస్త్రచికిత్సకు తక్షణ సహాయం మూడు లక్షల ఎల్ఓసి



మేడిపల్లి,ఏప్రిల్25(ప్రజాదర్బార్) : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని ప్రజలకు ఎలాంటి కష్టాలు దరిచేరకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని టీపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని పర్వతాపురానికి చెందిన కె. జయమ్మ అనారోగ్య సమస్యల కారణంగా ఆస్పత్రిలో చికిత్స కోసం జాయిన్ కావడంతో అక్కడ పరీక్షలు జరిపిన వైద్యులు ఆమె గుండెకు శస్త్ర చికిత్స చేయాలని చెప్పడంతో వారు వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితులలో ఉన్నందున శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ దృష్టికి తీసుకు వెళ్ళడంతో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మూడు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి,పాశం రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయం

ఏప్రిల్, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పట్నం సునితా మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షురాలు వీనస్ మేరీ చెప్పారు. గురువారం జవహర్ నగర్ మున్సిపాలిటీలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు, మేడ్చల్ మల్కాజిగారి జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, మల్కాజ్ గిరి అధ్యక్షురాలు అనంతలక్ష్మిలతో కలిసి సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మహిళా అధ్యక్షురాలు చింతా విజయ, ఎస్ సి సెల్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ గండి సునీత, సీనియర్ నాయకురాలు బిల్లా సుగుణ, తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ 1వ కేంద్రంలో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే

యాదాద్రి(ఏప్రిల్ 25)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: మండల కేంద్రంలోని అంగన్వాడీ 1వ కేంద్రంలో గురువారం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే,ఈసిసిఈ డే ను నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ జి ధనమ్మ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడియేషన్ డే కార్యక్రమంలో ఐదు సంవత్సరాల నిండిన విద్యార్థులకు అసైన్మెంట్ యాక్టివిటీస్ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోగ్రెస్ కార్డులు అందజేయడం జరిగిందని అన్నారు.అంతేకాకుండా గర్భవతులు బాలింతలు తల్లులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపాలని తల్లులకు సూచించారు. అంతేకాకుండా ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు మానసికంగా 90 శాతం అభివృద్ధి చెందుతుందని పిల్లలకు తగిన అవకాశాలు కల్పిస్తూ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన పిల్లలకు మానసికంగా శారీరకంగా ఎదగడానికి పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి వసంత గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు ఆయా పి సుశీల తదితరులు పాల్గొన్నారు

రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్‌ల విస్తృత ప్రచారం

అల్వాల్, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): అల్వాల్ సర్కిల్, అల్వాల్ 134 డివిజన్ పరిధి రిట్రీట్ కాలనీలో గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతు పలుకుతూ అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సుభాష్, అన్నపూర్ణ, శరణ్ గిరి, రాజేందర్, యాదగిరి గౌడ్, జామ, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా వెంకటాపురం 135 డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్, కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డికి విశేష స్పందన



అల్వాల్, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని, గెలుపు ఖాయమని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ చెప్పారు. గురువారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మైనంపల్లి హనుమంత్ రావు సూచనల మేరకు తుర్కపల్లి నుండి బర్తన్‌గూడ సర్కిల్ వరకు బంధం బావి, బాలాజీ నగర్, అధికారుల బస్తీ, మధుర నగర్ మీదుగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సీఎల్ యాదగిరి, చంద్ర శేఖర్, లడ్డు, శ్రీనివాస్ గౌడ్, అఫ్సర్ భాయ్, బాల్ రెడ్డి, వెంకటేష్, వీవీఆర్ విష్ణు, వెంకట్ రాములు, లక్ష్మారెడ్డి, నవీన్ యాదవ్, శశాంక్ రెడ్డి, సుదాకర్, దేవా, ఆనంద్, రమేష్, గోపాల్, జి కృష్ణ, సత్యనారాయణ, గురునాథ్, నర్సింగ్, నవీన్ కుమార్, రాజేందర్, కె గోపాల్, ముత్యాలు, కవిత, విజయ లక్ష్మి, శంకుంతల నాయుడు, నిర్మల, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

ఖేడ్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

నారాయణఖేడ్

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

ప్రజా దర్బార్, పెద్ద శంకరంపేట్ప్రజలకు మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు అన్ని విధాల మోసం చేస్తూ పాలన కొనసాగిస్తుందని నారాయణఖేడ్ బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట లోని ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హాజరై మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ ప్రాంత రైతులకు బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్ట్ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. పెద్ద శంకరంపేట మండలానికి కాళేశ్వరం 19 ప్యాకేజీ ద్వారా సాగునీరు, త్రాగునీరు అందించేందుకు బి ఆర్ ఎస్ ప్రభుత్వం కృషి చేస్తే ,కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో 420 హామీలు అమలుని చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటలకు నెరవేర్చకుండా మాటలు తప్పారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ ,వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు పెంచిన రైతులకు పంటసాయం కింద 15 వేలు, మహిళలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు, రైతులు పండించిన దానంకు అదనంగా 500 బోనస్, నిరుద్యోగ భత్యం 4000, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇందులో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. పెద్ద శంకరంపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి లేదని పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మద్దతు తెలిపి ఢిల్లీకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పిటిసి విజయరామరాజు, మండల రైతు బంధు అధ్యక్షులు సురేష్ గౌడ్, నాయకులు శంకర్ గౌడ్ తదితరులున్నారు.

ప్రమాదాలకు అడ్డంగా మారిన

కంది లింకు రోడ్డు - శంకర్పల్లి రోడ్ల దుస్థితి

- పది సంవత్సరాలు పూర్తయిన ప్రారంభించని రోడ్డు
- ఫతేపూర్ సింగపూర్ మధ్య ఆగిపోయిన నాలుగు లైన్ల రహదారి
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయని రోడ్లు భవనాల శాఖ
- రోడ్డు ఎందుకు ఆగిపోయిందో వివరాలు ఇవ్వని అధికారులు
- ఫతేపూర్ ఫ్లైఓవర్ వంతెన పై మరమ్మతులు చేపట్టని ఆర్ అండ్ బి అధికారులు
- సర్వీస్ రోడ్డు కోసం గుంతలు తొవ్వారు వదిలేశారు
- మంత్రులు ప్రారంభించి మూడు సంవత్సరాలు గడిచిన ప్రారంభించని శంకర్పల్లి రోడ్డు
- పట్టించుకోని స్థానిక ప్రజాప్రతినిధులు
- పార్లమెంట్ సభ్యులు మారుతున్న మారని శంకర్పల్లి రోడ్ల దుస్థితి

చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా దర్బార్) ముంబై-బెంగళూరు జాతీయ రహదారులకు లింకు రోడ్డు అయిన షాద్ నగర్- కంది రహదారి వెంబడి ఫతేపూర్ ఎద్దు మైలారం మధ్య నాలుగు లైన్ ల రహదారి ఆగిపోవడం అక్కడే ప్రమాదాలకు అడ్డాగా తయారైంది. ఈ రహదారిపై ప్రతినిత్యం వేలాది వాహనాలు బెంగళూరు జాతీయ రహదారి నుంచి ముంబై జాతీయ రహదారికి వెళ్లేందుకు షాద్నగర్ నుంచి షాబాద్ చేవెళ్ల శంకర్పల్లి కంది మీదుగా ముంబై జాతీయ రహదారికి ప్రతినిత్యం వేలాది భారీ లోడ్ తో వెళ్లే లారీలు వెళుతుంటాయి. లారీలతోపాటు ప్రైవేట్ వాహనాలు, బస్సులు, ఆటోలు శంకర్పల్లి నుంచి సంగారెడ్డి వెళ్లే వారంతా ఇదే రహదారిపై వెళ్తుంటారు. ఈ రహదారిపై ఎద్దు మైలారం సింగపూర్ ఫతేపూర్ గ్రామాల పరిధిలో నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులు సింగపూర్ పరిధిలో భూవివాదంతో పనులు అప్పట్లో నిలిచిపోయాయి. అప్పట్లో రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన పట్నం మహేందర్ రెడ్డి హయాంలో ఈ రహదారి పనులను ప్రారంభించారు. కొంత దూరం నాలుగు లైన్లకు బదులుగా రెండు లైన్ల రహదారి నిర్మించగా ప్రస్తుతం అదే రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయడంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. హైదరాబాద్ రోడ్లు భవనాల శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహణ కొనసాగుతుంది. ఫతేపూర్ ఫ్లైఓవర్ వంతెన వద్ద కూడా సర్వీస్ రోడ్డు కోసం గుంతలు తవ్వి వదిలేశారు. ప్రమాదాలు జరుగుతున్న వాటి నివారణ కోసం కనీస చర్యలు కూడా ఏర్పాటు చేయడంలో రోడ్లు భవనాలు శాఖ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. ఫ్లై ఓవర్ వంతెన పై కూడా రోడ్డు దిగబడి వాహనాల రాకపోకలు కూడా అంతరాయం కలిగిస్తుంది. ఒక్కోసారి వాహనదారులు ప్రమాదాలకు సైతం గురవుతున్నారు. దీనికి తోడు శంకర్పల్లి చౌరస్తా నుంచి ఫతేపూర్ ఫ్లైఓవర్ వరకు నాలుగు లైన్ల రహదారి కోసం అప్పటి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించిన రోడ్డు పనులు కూడా పూర్తి చేయడంలో రోడ్లు భవనాలు శాఖ అధికారులు గోరంగా విఫలమయ్యారు. అసలు రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ పనిచేస్తుందా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీ ఆర్ఎస్ పార్టీ రోడ్ల గురించి పట్టించుకోకపోగా కనీసం ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని రోడ్లు భవనాలు శాఖ మంత్రి సంబంధిత ఉన్నత అధికారులు రోడ్ల గురించి పట్టించుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక నేతలు మాత్రం పార్టీలు మారడానికి ఇస్తున్న ప్రాధాన్యత ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి ఇవ్వడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోగానే టిఆర్ఎస్ నాయకులంతా అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి చేరి ప్రజలను మోసం చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు స్పందించి శంకర్పల్లి మండలం మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు భవనాల శాఖ అధికారులు పనిచేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని రోడ్ల పనులు పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నేడు సూర్యాపేట సంతోషి మాత దేవాలయం కు పుష్పగిరి స్వామి రాక

ప్రజా దర్బారు /ప్రతినిధి సూర్యాపేట: సూర్యాపేట శ్రీ సంతోషి మాత దేవాలయం కు నేడు(శుక్రవారం) పుష్పగిరి పీఠాధిపతి శ్రీ జగద్గురు విద్యా శంకర భారతి మహాస్వామి విచ్చేయనున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. గురువారం దేవాలయం లో ఏర్పాటు చేసిన కమిటీ,భక్తుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా లోనే ఎక్కడ లేని విధంగా పరమ శివుని పుత్రిక మానసా దేవి విగ్రహ ప్రతిష్ట మహొత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్వామీజీ పాల్గొని వారి కరకమలములచే మానస దేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు తెలిపారు.శ్రీ సంతోషి మాత దేవాలయం లో శ్రీ సంతోషి మాత,శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సత్య సాంబశివ శివ స్వామి, క్షేత్రపాలక ఆంజనేయస్వామి నవగ్రహములు సంతాన నాగదేవత విగ్రహం గతంలో ప్రతిష్ఠించుకోవడం జరిగిందని ఇప్పుడు నూతనంగా మానస దేవి అమ్మవారు దేవాలయంలో కొలువై ఉండనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి,మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఏఐసీసీ నాయకులు రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి తో పాటు పలువురు పురప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు బెలిదే అశోక్, సోమ శ్రీశైలం, తాళ్ళపల్లి రామయ్య, దేవర శెట్టి సోమయ్య,గోపారపు రాజు, బ్రాహ్మణ పల్లి బ్రహ్మయ్య, మహంకాళీ ఉపేందర్, ముదిరెడ్డీ లింగా రెడ్డి,నాగమణి, ప్రభావతి,కవిత, అశోకలక్ష్మీ, కక్కి రేణి పద్మ, సుగంధమాల, కర్నాటి సూర్యకళ,లీల,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం డివిజన్లో ఉన్న స్విమ్మింగ్ పూల్ ని వాడుకలోకి తీసుకురావాలి... ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కి జక్క యాదగిరి వినతి...

ఎల్బీనగర్ ఏప్రిల్ 25 (ప్రజా దర్బార్)గురువారం బహు జన్ సమాజ్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ జక్క యాదగిరి జోనల్ కమిషనర్ పంకజ కు వనస్థలిపురం డివిజన్లో రెడ్ ట్యాంక్ పక్కన ఉన్న స్విమ్మింగ్‌పూల్‌ని వాడుకలోకి తీసుకురావాలని వినతి పత్రం అందజేశారు. కోట్ల రూపాయల ప్రజా ధనం వృధా చేసి స్విమ్మింగ్ పూల్ నిర్మించి దాన్ని వాడుకోలోకి తీసుకురాకుండా పక్కన పెట్టేయడమనేది జనాల డబ్బు వృధా చేయడమే అని ఇలాంటి స్విమ్మింగ్ పూల్ నిర్మించడం దేనికని, ఇట్లాంటి వాటిని ఖర్చు పెట్టే డబ్బులు ఇంకేదైనా ప్రజలకు ఉపయోగపడే పథకాలకు డబ్బులు ఉపయోగించుకోవాలని ఇలా జనాల డబ్బును వృధా చేయొద్దని సూచించారు. తక్షణమే స్విమ్మింగ్ పూల్ వాడుకలోకి తీసుకొచ్చి, తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి జనాలకు ఉపయోగపడేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ యాదవ్, అనగల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐఐటి జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయదుంధుబి

కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్25(ప్రజాదర్బార్): ఈ రోజున ప్రకటించబడిన మెయిన్స్-2024 ఫలితాలలో మా చైతన్య విద్యార్థులు అద్భుత మార్కులు సాధించారు. పి0ంగిలి వెన్నెల 27, రాపోలు శ్రీవాణి 601, మణిదివ్ రెడ్డి 952, ఓ. రిశ్విక 986, కె. రోపిత్ 1399, బి. హారిక 4359, ఇ సూర్యకాంత్ 10882, మాధవి జ్యోతిర్మయ 11592, వి. హసిని 14317, కె. శ్రీనిత్ 26121, యం. శ్రీవిద్య 25539, పి. వర్షిణి 38892 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించినందుకు అభినందనలు మరియుపరీక్షకు హాజరు అయిన వారిలో 60% మంది విద్యార్థినీ , విద్యార్థులు ఐ.ఐ.టి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్యమరో సంచలనం సృష్టించింది. అనునిత్యం పర్యవేక్షణ మరియు జే. ఈ. ఈ మెయిన్స్ పరీక్ష నిర్ధహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థిర్యం నింపడం వలన ఈరోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగాం.

బీసీ కులాలన్నీ ఏకమై కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

- బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణంను కుట్రతో పదవి నుంచి తొలగించారు
- నాకు యాదవులు మద్దతుగా నిలవాలి- యాదవులు మాటిస్తే వెనక్కిపోరు
- యాదవుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్) : బీసీ కులాలన్నీ ఏకమై కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కేసీఆర్ ఆశీర్వదించి, బీఫామ్ ఇచ్చి మీ వద్దకు పంపారు. బీసీలంతా సమైఖ్య%శీ%గా పనిచేసి తనను గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో గురువారం జరిగిన యాదవుల ఆత్మీయ సమావేశంలో నామ మాట్లాడారు.

యాదవులతో తనకు అవినాభవ సంబంధం ఉందని, యాదవులు మాట ఇస్తే వెనక్కిపోరని అన్నారు. వారికి మంత్రి పదవి ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని కులాలు కలిసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తన కన్న బిడ్డల కంటే మిన్నగా దివంగత చిత్తారు శ్రీహరి యాదవ్ కోరిక మేరకు ఆయన కుమార్తె ను లక్షల డోనేషన్ కట్టి ఎంబీబీఎస్ చదివించానని చెప్పారు. గత ఎన్నికల్లో కూడా యాదవులు తనకు మద్దతుగా నిలిచారని, ఈ ఎన్నికల్లో కూడా తనకు మద్దతుగా నిలిచి, తనను మంచి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణంను కుట్రతో పదవి నుంచి దించిన కాంగ్రెస్ కు యాదవులు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కలిసి కడుపు మంటతో ఈ పని చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు సాదించగల సత్తా, ధైర్యం ఉన్న నామకు ఆశీస్సులు అందజేయాలని అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ... గడి దొరకు రైతు బిడ్డ నామ కు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా నామా కు మద్దతుగా నిలవాలన్నారు. ఓటేసినందుకు కాంగ్రెస్ బీసీలపై కక్ష గట్టిందని, కుట్ర చేసి, బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణంను పదవి నుంచి తొలగించారని తెలిపారు. కేసీఆర్ 10 ఏళ్ల అద్భుత పాలనలో 86 బీసీ కులాలకు హైదరాబాద్ లో విలువైన స్థలాలు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కూరాకుల నాగభూషణంను, నామను, వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సన్మానించారు. యాదవ్ సంఘం నాయకులు "చిత్తారు సింహాద్రి యాదవ్" అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చిలకల వెంకటనర్సయ్య యాదవ్, మేకల సుగుణారావు, కూరాకుల వలరాజు, మీగడ శ్రీనివాసరావు, తుమ్మ రాంబాబు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, చింతలచెర్వు లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, అమరబోయిన లింగయ్య, మొర్రిమేకల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు, రిమాండ్

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : చెడు అలవాట్లకు బానిసగా మారి సులువుగా డబ్బు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకొని దృష్టి మరల్చి బంగారం దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అయిన బానోతో భాస్కర్ ఏ శంకర్ (24)ను అనే దొంగను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే కేపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధి లలిత జ్యువెలరీ షాప్ లో బంగారం కొనుగోలు చేసినట్లే చేసి సేల్స్ గర్ల్స్ దృష్టి మరల్చి 28 .405 గ్రాముల బంగారాన్ని దొంగిలించి సుమారు రెండు కోట్ల పది లక్షల విలువ గల బంగారాన్ని దొంగిలించడంతో లలిత జ్యువెలరీ షాప్ యాజమాన్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఏసిపి తెలిపారు. %ూాజ్రూ% పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మధుసూధన్, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సమాద్ బృందం నిందితుడు భాస్కర్ పై నిఘా పెట్టగా ఈ రోజు మళ్ళీ %+=%ు బంగారం షాప్ ముందు అనుమస్పదంగా తిరుగుతుందటం తో అదుపులోకి తీసుకొని విచారించగా గతంలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో చేసిన 8 గోల్డ్ చైన్ దొంగతనాల గురుంచి తెలిపి అవి తన దగ్గర ఉన్నాయని చెప్పడం స్వాధీనం చేసుకొన్న 151.83 గ్రాముల బంగారం విలువ సుమారుగా 1, 06, 28,100/- గల సొత్తు ను రికవరీ చేసినట్లు ఏసిపి తెలిపారు. నిందితుడు క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ రమ్మీ, లిక్కర్ మరియు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేసినట్లు ఒప్పుకోవడం తో సొత్తు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు కూకట్ పల్లి డివిజన్ ఏసిపి శ్రీనివాస్ రావు మీడియా సమావేశం తెలిపారు. నిందితుడి వద్దనుండి మొత్తం సుమారు 10 లక్షలకు పైగా విలువ చేసే 151 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని తెలియజేసారు.

ఐఐటి జేఈఈ మెయిన్ 2024 ఫలితాల్లో అల్ఫోర్స్ కు ర్యాంకుల పంట

కరీంనగర్ క్రైమ్, ఏప్రిల్25(ప్రజాదర్బార్):నేడు ప్రకటించబడిన IIT JEE (MAIN) 2024 ఫలితాలలో మా ఆల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలుపుకుకు సంతోషిస్తున్నాను.యమ్ వా ర్తత్ 252 ర్యాంకుతో అత్యువత స్థానంలో నిలువగా, ఏ. సర్జన్ రావు 444 ర్యాంకు, పి.మనోహర్ 466 వ ర్యాంకు. జె. శ్రీహాస్ 503వ ర్యాంకు, బి. భరధ్వాజ్నాయక్ 781 ర్యాంకు, పి. చందన 1213 వ ర్యాంకు, సత్యాలమూల్యా 1301వ ర్యాంకు, సుభోద్చాదరి 1367 ర్యాంకు, కె.శ్రీవరి 1562 వ ర్యాంకు, యమ్.డి.షఫిక్ 1603 వ ర్యాంకు, మిత్ర 1612 వ ర్యాంకు, సి. హెచ్. అనూహ్య 1632 ర్యాంకు, ఏ.శివవరుణ్ 1719వ ర్యాంకు, యన్. ప్రణయ్ 1721 ర్యాంకు సి. రాహుల్ 1751వ ర్యాంకు, యమ్. ప్రరిణీర్రెడ్డి 1912 వ ర్యాంకు, జె. ఉ మామైత్ర 1953 ర్యాంకు, ఎల్, అరుణ్కుమార్ 2353వ ర్యాంకు, సి. హెచ్, సిద్ధార్థ 2444 వ ర్యాంకు,పి. రాఘవీరారెడ్డి 2510 వ ర్యాంకు, కె.విశాల్ రెడ్డి 2557 వ ర్యాంకు, కె. రోహన్ ప్రీత్ 2643 వ ర్యాలకు, జె.హర్షవర్ధన్ 2908వ ర్యాంకు, జి. లాహరి 2965 వ ర్యాంకులు సాధించి అల్ఫోర్స్ కీర్తిని మరింత ఇనుమడింపజేశారు.1000 లోపు – 05 , 5000 లోపు 34 ర్యాంకులు మరియు 161 మంది విద్యార్థులు IIT (Adv) పరీక్షకు అర్హత సాధించడం విశేషం. రాబోయే %IIT (Adv) పరీక్ష వ్రాయుటకు ఎంపికైన విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందముచే కోచింగ్ ఇవ్వబడును. 2023–24 విద్యా సంవత్సరములో 30 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మక IIT లలో సీట్లు సాధించగ మంది విద్యార్థులు వివిధ లలో ఓట్లు సాధించారు. పటిష్ట ప్రణాలికతో విద్యా భోధన మరియు నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల మరియు ఆహర్నిషల కృషివల్ల అల్ఫోర్స్ ఇంతటి ఘన విజయం సాధించగలిగిందని ఈ సంధర్భముగా

IIT ACADEMY
MAKES THE FABULOUS VICTORIES WITH THE BEST ALL INDIA RANKS IN VARIOUS CATEGORIES IN JEE (MAIN) SECOND SESSION
1603
1612
AIR

తెలియజేయుచున్నాను.రాబోయే పరీక్షలో కూడ మా ఆల్ఫోర్స్ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించిప్రతిష్టాత్మక సీట్లు సాధిస్తారని నేను విశ్వసిస్తున్నాను.ప్రతి సంవత్సరము మరియు పోటి పరీక్షలలో ఆల్ఫోర్స్ విద్యార్థులు రాణిస్తున్నందుకు నాకెంతో ఆనందంగా ఉంది. IIT JEE (MAIN%) 2024 ఫలితాలలో జాతీయస్థాయి అత్యున్నత ర్యాంకులు సాధించిన మా ఆల్ఫోర్స్ చిన్నారులను మరుయు వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

విశిష్టమైన ఫలితాలను ఇచ్చిన "శ్రీ వశిష్ట" విద్యాసంస్థలు

ప్రజా దర్బార్/ ప్రతినిధి సూర్యాపేట: ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ప్రథమ సంవత్సర ఫలితాలలో "శ్రీ వశిష్ట" విద్యాసంస్థలు మార్కుల ప్రభంజనాన్ని సృష్టించాయని శ్రీవసిష్ట విద్యాసంస్థల అసోసియేట్ డీన్ కరణం అనూప్ చక్రవర్తి అన్నారు. ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు 466 మార్కులు సాధించిన తాడూరి శ్రీనిజను స్థానిక సృజన కాన్సెప్ట్ స్కూల్ యందు ఆ స్కూల్ ప్రిన్సిపల్ మిరియాల శ్రీనివాసరావు, కరస్పాండెంట్ మిర్యాల రవికుమార్ గార్ల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి,గాయకుడు ,శ్రీ వశిష్ట విద్యా సంవస్టల అసోసియేట్ డీన్ కొంపల్లి దశరథ మాట్లాడుతూ" శ్రీ వశిష్ట" విద్యాసంస్థలు స్థాపించిన అతి తక్కువ కాలంలోనే, పటిష్టమైన విద్యా ప్రణాళికతో ముందుకు పోతూ ఇట్టి అద్భుతాలు సృష్టించడం ఎంతో గొప్ప విషయమన్నారు.సృజన కాన్సెప్ట్ స్కూల్ లో పదవ తరగతి వరకు చదివి, నేడు ఇంటర్లో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి స్కూల్ యాజమాన్యంతో సన్మానం

SRUJANA
THE CONCEPT SCHOOL

అందుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ చేతులతో పెంచిన మొక్కను తామే సన్మానించడం ఎంతో సంతోష దాయకమని ,ఇట్టి అవకాశాన్ని ఇచ్చిన శ్రీ వశిష్ట కు కృతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాన్ని మరియు అధ్యాపకులకు శుభాభినందనలు తెలియజేశారు. కరస్పాండెంట్ రవికుమార్ మాట్లాడుతూ "శ్రీ వశిష్ట" విద్యాసంస్థలు ఎంపీసీలో 470 మార్కులకు 468 మార్కులు ,బైపిసి లో 440 మార్కులకు 438 మార్కులు సాధించినందుకు అభినందనలుతెలియ జేశారు.ఈ సందర్భంగా" శ్రీనిజ" విద్యాసంస్థల చైర్మన్ శ్రీమతి లింగమనేని ప్రమీల రాణి, జనరల్ మేనేజర్ శ్రీ వంశీ చంద్ర, డీన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మరియు అసోసియేట్ డీన్స్ ,ప్రిన్సిపల్స్ ,మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనిజ తండ్రి గారైన తాధూరి వెంకన్న "శ్రీ వశిష్ట "విద్యాసంస్థల సూర్యాపేట ప్రతినిధి పోలగాని జానకి రాములు, తాడూరి వెంకన్న, పాఠశాల అధ్యాపకులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

రామకృష్ణాపూర్,(ప్రజా దర్బార్): వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన రామకృష్ణాపూర్ పట్టణంలో కలకలం రేపింది.పట్టణ ఎస్సైరాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ గణేష్ నగర్ కు చెందిన సింగరేణి విశ్రాంతి కార్మికుడు సయ్యద్ చంద్ (77) గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నడని,మనస్తాపానికి గురైన తను గురువారం తెల్లవారుజామున వంట గది పైకప్పు పైపుకు లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి భార్య ఉంది.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

జల్కోరి లోని కొత్త పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో

బోథ్ నియోజక వర్గ ప్రతినిధి , ప్రజా దర్బార్, ఏప్రిల్ 25,2024: ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో కొత్త పోలింగ్ స్టేషన్ సహాయక పోలింగ్ స్టేషన్ జల్కోరి ఎంపీపీస్ ను సందర్శించారు, ఇది ఆదిలాబాద్ జిల్లా భింపూర్ మండల పరిధిలోని అందర్బంద్ పోలింగ్ స్టేషన్ నుం డి వేరు చేయబడింది, వి. ఐ . ఎస్.పంపిణి ప్ర క్రియ ప్రారంభమైంది. కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుపై అవగాహన కల్పించడంతోపాటు గ్రామంలో 100శాతం ఓటు వేయాలని గ్రామస్తులను కోరడంతోపాటు సూచనలు చేయడం జరిగింది. కొత్త పోలింగ్ కేంద్రాలకు ఫ్యాన్లు, విద్యుత్తు, నీటి కనెక్టివిటీ, పెయింటింగ్ వంటి ఏర్పాట్లు పూర్తి చేయనున్నారు.

తల్లాడలో భాజపా అభ్యర్థి విస్తృత ప్రచారం

బీజేపీలో చేరిన తల్లాడ ఎంపీటీసీ

మ్మం/తల్లాడ, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్) : ఖమ్మం పార్లమెంట్ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు తల్లాడలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాండ్ర నాయకత్వంలో, పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. తల్లాడ మండల స్వతంత్ర ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి నాగులు దంపతులు, వారి అనుచరులు గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీలో చేరిన వారిలో చల్లా నవీన్, చల్లా రాము, చల్లా వెంకట్, చల్లా రాము కుమార్, కిరణ్, ప్రవీణ్, ఇతర నాయకులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపిటీసీ

తిరుమలదేవి మాట్లాడుతూ... దేశంలో నరేంద్ర మోడీ, ఖమ్మం లో వినోద్ రావు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని భావించి బీజేపీలో చేరామని చెప్పారు. మోడీ ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా, పేద బడుగు బలహీనవర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరిన వారికి వినోద్ రావు, గల్లా సత్యనారాయణ కాషాయ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ ల నిజ స్వరూపం ప్రజలకు తెలిసిందని, దేశ అభివృద్ధి మోడీతోనే సాధ్యమని అన్నారు. దేశ సంక్షేమం, అభివృద్ధి ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ బీజేపీ లో చేరాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం

అల్వాల్, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): మల్కాజ్గిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. అల్వాల్ 134 డివిజన్ ఓల్డ్ ఆల్వాల్ లోని బండ బస్తి కుమ్మరి బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలను పంచుతూ, ఓటర్లను చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, కొండల్ రెడ్డి, సూర్యకిరణ్, రాజసింహారెడ్డి, అశోక్ కుమార్ నాగేశ్వరరావు, దేవేందర్, బలవంతరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, సిఎల్ యాదగిరి, ఉదయ్, ప్రవీణ్, మధు, బబిత, గాయత్రి, లావణ్య కృష్ణ, శశికళ, నిర్మల, శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మలేరియా డే సందర్భంగా అగాహన ర్యాలీ

అల్వాల్, ఏప్రిల్ 25 (ప్రజాదర్బార్): దోమల నియంత్రణకు, అవసరం ఉన్న చోట ఫాగింగ్ చేయాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిలవకుండా చూసుకోవాలని, దోమలకు నిలయంగా మారకుండా పాత్రలపై మూతలు ఉంచుకోవాలని అల్వాల్ మున్సిపల్ డీసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం అల్వాల్ సర్కిల్ లో ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా డే సందర్భంగా అల్వాల్ ఎంటమాలజిస్ట్ ఏఈ అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి ఈ సేవా కూడలి వరకు జరిగిన అవగాహన ర్యాలీని డిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్వాల్ పట్టణంలో దోమల నియంత్రణ చేపట్టాలని, అవసరం ఉన్న చోట ఫాగింగ్ చేయాలని సిబ్బందికి తెలియపరిచారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిలవకుండా చూసుకోవాలని, దోమలకు నిలయంగా మారకుండా పాత్రలపై మూతలు ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. దోమల నియంత్రణ మందులు, దోమతెరలు వాడుకోవాలని, మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. దోమలు నియంత్రణకు వారు ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కార్యాలయం నుండి ఈ సేవ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిసి శ్రీనివాస్ రెడ్డి జెండాను ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ నరసింహారెడ్డి, సూపర్డెంట్ స్వామి, ఎంటమాలజిస్ట్ వేలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Hyderabad Municipal Corporation
Urban Malaria Scheme (ENTOMOLOGY)
MALARIA DAY APRIL 25th
"IF MOSQUITOES BREED THEN YOU WILL BLEED"
ALWAL CIRCLE - KUKATPALLY ZONE
Zonal Commissioner-KPZ
Mosquito Life Cycle

కంటోన్మెంట్ కాంగ్రెస్ కు సర్వే గండి..

పోటికి సిద్ధమైన సత్యనారాయణ..

హైదరాబాద్, ప్రజాదర్బార్ ప్రతినిధి : ఒకవైపు కాంగ్రెస్ పార్టీ భారాస, భాజపా నేతలను పార్టీలోకి చేర్చుకొనే ప్రయత్నాలు చేస్తుంటే.. మరోవైపు ఆ పార్టీ సీనియర్ నేతలు కొందరు అధిష్ఠానంపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. పార్టీలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న తమను కాదని ఇతర పార్టీల నేతలను చేర్చుకొని టికెట్లు ఇవ్వడమే ఇందుకు కారణం. కేంద్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా పని చేసిన సీనియర్ నేత సర్వే సత్యనారాయణ కాంగ్రెస్‌పై తిరుగుబాటు చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. బుధవారం ఆ పార్టీ తరఫున నామినేషన్ వేయడం గమనార్హం. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచీ పోటీకి దిగుతున్నట్లు తెలిపారు. గతంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచిన సర్వేకు ఇక్కడ చెప్పుకోదగిన ఓటు బ్యాంకు ఉండటంతో నేతల్లో ఆందోళన నెలకొంది. నలుగురిలో ముగ్గురిది భారాస.. రాజధాని పరిధిలోకి వచ్చే నాలుగు లోక్‌సభ స్థానాల్లో మూడింటిలో కాంగ్రెస్ నేతలకు కాకుండా భారాస నుంచి వచ్చిన నేతలకే టిక్కెట్లు ఇచ్చారు. ఖైరతాబాద్ నుంచి గెలిచిన భారాస ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను పార్టీలోకి చేర్చుకుని సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. చేవెళ్ల సిట్టింగ్ భారాస ఎంపీ రంజిత్‌రెడ్డిని అదే స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో నిలిపింది. మల్కాజిగిరి స్థానం నుంచి భారాస నేత,

వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీతా మహేందర్‌రెడ్డికి హస్తం కండువా కప్పి ఎంపీగా పోటీ చేయిస్తున్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అప్పటికప్పుడు భాజపా నేత శ్రీ గణేష్‌ను పార్టీలోకి చేర్చుకుని టికెట్ ప్రకటించారు.

మన దేశం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం

- కమలం పువ్వు గుర్తుపై ఓటు వేద్దాం - బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించుకుందాం

- మోదీని ప్రధానిగా చూద్దాం - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : హఫీజ్ పేట్ డివిజన్ గంగారం విలేజ్ , శాంతి నగర్, హుడా కాలనీ, పీజేఆర్ స్టేడియంలలో బిజెపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి పాదయాత్ర నిర్వహిం చారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం, మన భావితరాల భవిష్యత్తు కోసం మనమంతా మోదీ సైనికుల్లా పనిచేద్దాం చేవెళ్ల పార్లమెంట్ ను మోదీకి అందిద్దాం అని అన్నారు . అసెంబ్లీ ఎన్నికల ముందు అమలు కానీ ,చేయలేని హామీలు ఇచ్చిందని, అవి చేయలేక కేంద్ర ప్రభుత్వం వైపు చూసే పరిస్థితి ఉందన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఓటు వృధా అవుతుంది ప్రజలు అభిప్రాయ పడుతున్నారన్నారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీనిబద్ధత కలిగిన నాయకుడని మన కోసం మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయవలసిన అవసరం

ఉందని అన్నారు, మన ప్రాంత అభివృద్ధి కోసం మే 13న జరగనున్న లోక్శభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. స్థానికంగా ఉన్న సమస్యలు నేరుగా తెలుసుకున్నారు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలని ఎత్తి చూపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాంటెస్టెడ్ రవి కుమార్ యాదవ్ తో పాటు బీజేపీ నాయకులు నాగులు గౌడ్, మహెష్ యాదవ్, వినోద్ రావ్, అనంత్ రెడ్డి, అజీత్ కుమార్, దేవల్ యాదవ, లక్ష్మణ్ గౌడ్, మాణిక్ రావ్, వినయ, రామ్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, రాజు, జితేందర్‌లతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ,జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా, మైనారిటీ మోర్చ ,ఎస్టి మోర్చ, ఎస్సీ మోర్చ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

- ఎన్ఎంసీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్, ప్రజాదర్బార్ ప్రతినిధి : గత పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణా ఎంతో అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలిపారని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. గురువారం మార్నింగ్ వాకర్స్ తో కలిసి డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 29-27వ డివిజన్ లో శ్రీరామ్ కుంట పార్క్, బండారి లేఔట్ లలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ కాలనీలోని ప్రజలను కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్నింగ్ వాకర్స్ తో పాటుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొర్రా దేవి చందు ముదిరాజ్, జ్యోతి నర్సింహా రెడ్డి, పైడి మాధవి, సుజాత, రఘూవేంద్ర రావు, బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు రవి కాంత్, నర్సింహా రెడ్డి, బొర్రా చందు, చంద్రగిరి సతీష్,ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు గోపాల్ కృష్ణ ముదిరాజ్, స్వామి, దశరథ్, అజయ్ చౌదరి, అనిల్, దూసకంటి వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్, ఆవుల ఎల్లయ్య, స్టాలిన్ రెడ్డి, నర్సింహా రాజు ,మధుసూదన్ , ప్రవీణ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ మంజరి పాల్గొన్నారు.